ఈ చర్చ సందర్భంలో ఒకరు చైనాలో సాగుతున్న పద్ధతిని గురించి వేలాకోళాలు తగవని, ఆ దేశం జనాన్ని సమీకృతం చేస్తున్న పద్ధతిని గమనించవలసిందని, భారత దేశం నాయకులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇది ఏమి ప్రశ్న? భారతదేశం ప్రజాస్వామ్య దేశం అందువల్ల ఇక్కడ ప్రజాస్వామ్య పద్ధతులే అనుసరించబడవలసిన అవసరం ఉంది. ఈ దేశంలో ప్రభుత్వ నాయకులు చైనాలో సాగిన టువంటి "సాంస్కృతిక విప్లవం" వంటి దానిని ప్రారంభిస్తే, అప్పుడు ఈ సభ్యులు ఏమి దోవలు ఇస్తూ ఉన్నవారు సహిస్తారా? అటువంటి అనాగరిక పద్ధతులను ఇక్కడా అవలంబించమంటారా? చైనా ప్రభుత్వం, పార్టీ జనాన్ని యంత్రాల క్రింద తోలుతున్నారు. ఆ పద్ధతి ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఆమోదిస్తారా? అందువల్ల కమ్యూనిస్టు దేశాలలో జరుగుతున్న పనులను, సాగుతున్న ధోరణులను చూపిస్తుండడం, ఇక్కడ ఏమి చేస్తున్నారని అడగడం పద్ధతి కాదు. దురాక్రమణ ధోరణిని వహిస్తున్న దేశాల బారినుండి దేశాన్ని సంరక్షించడానికి ప్రభుత్వం ఏమి చేస్తున్నది అన్న విషయాన్ని గూర్చి మాత్రమే ప్రశ్నించడంలో తప్పు లేదు. ఇది అంతా అడగవలసిన ప్రశ్న. ప్రభుత్వం ఈ ఒక్క ప్రశ్నకు విపరీతమైన సమాధానం చెప్పడమే కాక, రక్షణ సామగ్రులకోసం ఒక కమ్యూనిస్టు దేశంపై ఆధారపడుతూ ఉండటంలో ఉన్న అర్థాన్నికూడా జనానికి తెలిసేట్లు చెప్పవలసిఉంది.

ప్రాంతీయ సంఘం

(1 వ పేజీ తరువాయి)

పెట్టాలో ఏమో అని అన్నా పనున్నాని ఉన్నాము. ఇందుకు రాజకీయ నాయకులే కారణం. కార్యకర్తలను అనడం బుద్ధి తక్కువ. ఇది తగ్గిపోవాలనే ప్రయత్నం చేస్తూనే ఉన్నాం. నేను ఇటు భావం కలిగినవాడను కాను. రాజకీయంగా భేదాభిప్రాయం ఉన్నప్పుడు, ఆ భేదాభిప్రాయంగా రెండోవాడు చచ్చిపోతాడని అనుకోవడం భ్రమ. నేను తెలికగా పదవిలోకి రాలేదు. పదవిలోకి వచ్చాను. పదవిలో ఉండి పదవికి వ్యతిరేకంగా ఉన్నాను. అన్ని ఘట్టాలలో నాకు తెలుసు. పాతికేళ్ళ క్రిందా, మీదా పడి, కాళ్ళు, చేతులు విరుగగొట్టుకొని, ఒకప్పుడు పూల దండలు వేయించుకుని, అన్నీ చూసినవాడినే. కక్ష తీర్చుకోవాలనే భావం నాకు లేదు. ఈ వర్గ భేదాన్నివదలిపెట్టమని నా సహచరులతో చెప్పాను. కాని కొన్ని అక్కడక్కడ ఉంటూ ఉంటాయి. ఏవి ఉన్నప్పటికి, ఇప్పుడు దేశంలో ఉన్న పరిస్థితిలో సమగ్రత, దక్షత, శక్తి దృష్ట్యా వర్గ భావాన్ని సరిదిద్దుకోవాలి. ఈ భావాన్ని గుర్తించామో, సరిదిద్దుకుంటాము.

రాజుగారు చెప్పినట్లు ఇప్పుడు పదవిలో ఉండడానికి, ఇప్పుడు ఉండవలసిన బలమే గాకుండా, మా తరువాత కాంగ్రెసువారు వచ్చి, పది కాలాలపాటు అధికారంలో ఉండడానికి కూడా బలంగా ఉంచే బాధ్యత మామీద ఉన్నది. మా తరంతో ఇది పోవాలనుకోవడం లేదు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనేగాకుండా, భారతదేశ చరిత్రలోనే క్లిష్టమైన సమయంలో ఉన్న మనం కట్టుదిట్టంగా, కట్టుబాటుగా ఉండి, గట్టిగా వ్యవహరిస్తే, దేశం బాగు చేసుకొనగలము. మనం అభివృద్ధిని సాధించి, సంస్థకు బలం చేకూర్చినవారము అవుతాము. సమైక్యతను గూర్చి మనం ఏవైతే తీర్మానాలు చేశామో, ఇట్టి సదస్సులే జిల్లా, తాలూకా, గ్రామ స్థాయిలలో జరుపుకుని కాంగ్రెసు కార్యక్రమాన్ని స్పష్టంగా చెప్పాలి. ఈ కార్యక్రమంలో టూమాటాలు పడ్డా ఫరవాలేదు. బ్రాహ్మలపైన కోడి గుడ్లు వేసినా ఇబ్బంది లేదు. ప్రజలకు ఉన్న పరిస్థితి చెప్పాలి.

ఉద్యమం తగ్గని, ఏమైనాగాని- దానిలో నిమిత్తంలేకుండా మనం ముందుకు పోవాలి మేనెలలో 20 జిల్లాలు మనం తిరిగి తీరాలసిందే. శ్రద్ధవహించి పనిచేయవలసిందే. మీకు తెలియంది కాదు. 1950- 52 లో ఆంధ్రలో కమ్యూనిస్టులు చేసిన అల్లకల్లోలానికి ఏమాత్రం భయపడని మనం ఈ రోజు పిల్లలకు భయపడితే రాజకీయాలలో ఉండే శక్తి మనకు లేదు. మనం ఉద్యమాలు చెప్పడం లేదు. ఉన్నమాట చెబుతున్నాం. అభివృద్ధి పనులు చెబుతాం. కాంగ్రెసు ఆదర్శాలు చెబుదాం. ఎవరో జనం మనస్సులను ఆకర్షించడానికి మాటలు చెప్పినట్లు మనం ప్రయత్నించవలసిన అవసరం లేదు. ఆ విధంగా వచ్చిన ప్రయోజనం తాత్కాలికమే అవుతుందిగాని, శాశ్వతం ఎప్పటికి కాదు. మనం బాధ్యతలు స్వీకరించాం. తెలంగాణా మిగులు నిధులు ఏమైతే ఉన్నదో అది మేనెలాఖరుకు తేలిపోతుంది. దాని ప్రకారం ఉత్తర్వు వస్తుంది. ఇట్టి పెళ్ళే మొత్తాన్ని గురించి రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు ఎంత వెచ్చించవలసింది తెలుసుకునే పరిస్థితిలో ఉంటారు.

ఈ సమస్య శీఘ్రంగా పరిష్కరించవలసి నటువంటి ఆత్యాన్ని గుర్తించారు. అందుకు చర్య తీసుకుంటున్నారు. అందుకు తగిన వాతావరణం అవగాహన ఏర్పడాలి.

ఇక ఉద్యోగావకాశాలు ఒక్క ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం అయితేవు. ప్రభుత్వ ఉద్యోగాలు ప్రత్యేక తెలంగాణావస్తే ఒరుగుతాయనేవారికి నిరాశ తప్పదు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ రంగాలలోనూ, వ్యక్తిస్వామ్య రంగంలోనూ అన్నిటిలో ఉద్యోగావకాశాలు ఉండాలి. ఆ అవకాశాలు పెరగడానికి మనం ఏమి చెయ్యాలి? అందుకేత ఇక్కడ పరిశ్రమలు పెరిగే వాతావరణం కల్పించాలి. విద్యార్థుల మానసికవికాసం పొందాలని, విద్యార్థుల విద్యావకాశాలు పెరగాలని నేను. విద్యార్థి వచ్చినా సహాయం చేసే దృష్టితో వ్యవహరించాను గాని, వారు ఏ పార్టీకి చెందినవారు అనేదికూడా నేను పట్టించుకొనలేదు. వారి రాజకీయాలతో నాకు ఎట్టి సంబంధం లేదు. ద్రోహం చేసుకున్నానని అనడం తప్పు. ద్రోహం చేసుకుంటే ముఖ్యమంత్రికి వచ్చేది అంతేప్పట్టి వేరే లాభంలేదు.

పాపం అనేకమంది కళాశాలల వాళ్ళు పచ్చిపనుస్తున్నకలుస్తూంటారు. చాలా పొలేటింగా, వ్యాయంగా మాట్లాడుతారు. అందుకు పాతే కొందరు చెప్పుడు మాటలు విని చెడుమార్గం పడుతున్నారు. జై తెలంగాణా అన్నారు. అందులో తప్పుమిలేదు. దాని అర్థం తెలంగాణాకు శుభం అగుగాకని. తెలంగాణాశాఖ్యాన్ని కాదన్నవారు ఎవరైనా ఉన్నారా? ఈ అనుమానం అనేటువంటి సమూహించున, మేఘాలను సృష్టించి, ఎవరో వారి మనస్సును పాడవడానికి యత్నిస్తున్నారు. మంత్రులు ఉండవచ్చు. మంత్రులు పోవచ్చు. ముఖ్యమంత్రులు ఉండవచ్చు. ముఖ్యమంత్రులు పోవచ్చు. నిత్యంగా ఉండవలసింది కాంగ్రెసు సంస్థ. కాంగ్రెసు ప్రభుత్వం. దీనిని గుర్తించని నప్పుడు కాంగ్రెసువారలు ఎవరూ అట్టి తప్పుడు పనులు చేయరు.

కాంగ్రెసు సజీవంగా ఉండాలంటే, కాంగ్రెసు కార్యకర్తలు ఒక కట్టుబాటుగల శాంతియుత సైన్యంగా వెలగాలి. తమ విద్యుక్త ధర్మాన్ని, కర్తవ్యాన్ని నిర్వహించాలి. కాంగ్రెసు వాదులు ప్రజాసమస్యలను పట్టించుకోవాలి.

రాజకీయ వ్యాఖ్యానం

కేంద్రం-రాష్ట్రాల సంబంధాలు

శ్రీ ఇందర్ మల్హోత్రా

ఈనాడు కేంద్రం-రాష్ట్రాల సంబంధాలు చర్చించుకోవలసిన ఒక ప్రధాన సమస్యగా ఉన్నాయి కాని ఈ సమస్యకు సంబంధించిన చర్చను, పశ్చిమబెంగాల్ యునైటెడ్ ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం మధ్య ఏర్పడ్డ అనవసరమైన వైమనస్యాలు కలుషితం చేయడం ఎంతైనా విచారించదగ్గ విషయం ఈ వైమనస్యాలు పూర్తిగా నివారించుకోగల్గింపే.

అయితే ఫెడరల్ కేంద్రం, భారత సమాఖ్యలోని రాష్ట్రాలమధ్య సంబంధాలను గురించి ఎటువంటి ఆవేశానికి తావు ఇవ్వకుండా పరిశీలన జరపాల్సి ఉన్నది. తాత్కాలికమైన ఆవేశాలవల్ల కలకాలం అటువంటి నిష్పక్షికమైన పరిశీలన జరగకుండా ఉండాల్సిన అవసరం కనబడదు.

చివరకు రాజ్యాంగాన్ని సవరించడం అవసరం కావచ్చును, కాకపోవచ్చును. కాని ఇప్పుడు దీర్ఘకాలం దేశాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలిన కాంగ్రెసు గుత్తాధికారం కూలిపోవటంవలన, పలురాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ స్వరూపానికి, కేంద్రప్రభుత్వం యొక్క రాజకీయ స్వరూపానికి, బాగా తేడా ఉన్నందువల్ల కేంద్రం, రాష్ట్రాల సంబంధాల విస్తృత స్వరూపాన్ని తిరిగి సర్దుబాటు చేయడం అనివార్యం. తగిన సర్దుబాటును చేయాల్సిన కార్యం ఎంతమాత్రం తేలికైనదికాదు. అనేక భయాలవల్ల ఈ కార్యం జటిలంగా తయారవుతున్నది.

మొట్టమొదట కేంద్రం, రాష్ట్రాల మధ్య నడుస్తున్న ప్రస్తుత సంఘర్షణ, తరచు అసలు అది ఉన్నదానికన్నా ఎక్కువ భయంకరంగా ఉన్నట్లు కనిపిస్తున్నది. వివిధ రాష్ట్రాలలో ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోయింది. ఆ రాష్ట్రాలలో కాంగ్రెసు అధికారం తొలగింది. కాంగ్రెసు పతనానికి చాలావరకు ప్రాంతీయ భావావేశాలను పెద్దపెట్టున ప్రోదిచేయడంద్వారా సంభవించిందని చెప్పుకోవాలి. అందువల్ల కాంగ్రెసేతర ప్రభుత్వాలు సాధారణంగా కేంద్రంపట్ల తప్పనిసరిగా శత్రుత్వాన్ని ప్రదర్శించాల్సి వస్తున్నది. ఈ ప్రభుత్వాలు రాజకీయపరంగా ఇటువంటి నిర్బంధానికి లోనవుతున్నాయి. ఈ ధోరణికి, అసలు పరిస్థితికి ఎక్కడా పొత్తు ఉండక పోవచ్చును. శ్రీ జ్యోతిబాసు, శ్రీ చవాన్‌ల మధ్య నడుస్తున్న వివాదంలో, న్యూఢిల్లీ అధికారులు, కలకత్తా అధికారులమధ్య ఇటీవల ఏకాంత సంభాషణలు జరిగాయి. అవి ఉద్రేకంతో నిండిన ప్రస్తుత వాతావరణంలో సంభాషణలు ఏవిధంగా ఉంటాయని మనం ఊహిస్తామో అంతకన్నా ఎక్కువ సౌహార్దపూర్వకంగా, నిర్మాణాత్మకంగా జరిగాయి. వేరొకవంక కేంద్రం అంటే, నెహ్రూ హయాంలో కూడా పైకి గౌరవాన్ని చూపించి ఏకాంతంలో కేంద్రాన్ని తెక్కచేయకుండా మాట్లాడే కాంగ్రెసు ముఖ్యమంత్రులు అప్పుడూ ఉన్నారు, ఇప్పుడూ ఉన్నారు. వారి పేర్లు చెప్పాలంటే అది చాలా పెద్ద జాబితా అవుతుంది.

ప్రజలలో మరొక వింత అభిప్రాయం ఉన్నది. దురదృష్టవశాత్తు ఇది విస్తృతంగా వ్యాపించి ఉన్నది. అదేమిటంటే ఎల్లవేళలా రాష్ట్రాలన్నీ సరిసమానమైన బలంతో కేంద్రాన్ని ప్రతిఘటిస్తాయన్న అభిప్రాయం ఉన్నది. ఇంతకన్నా అబద్ధం ఇంకొకటిఉండదు. కేంద్రంవద్దనుండి ఇప్పటికన్నా ఎక్కువ నిధులను తెచ్చుకోవడం రాష్ట్రాలకు ఇష్టమే. అందులో సందేహం లేదు. ఒరిస్సాలో స్వతంత్ర పార్టీ నాయకత్వం వహించిన ప్రభుత్వంతో కాని, పంజాబులో అకాలీదల్—జనసంఘ్ ప్రభుత్వంతోకాని కేంద్రానికి ఇంచుమించు ఎటువంటి ఇబ్బంది లేదు. ఇదివరలో డి. ఎం. కె. పాలిస్తున్న తమిళనాడును సమస్యా రాష్ట్రంగా భావించారు— ముఖ్యంగా భాషా సమస్య ప్రాముఖ్యంలోకి వచ్చినప్పుడు ఈ సమస్యపట్ల ఇతర రాష్ట్రాల వైఖరులు ఇంత తీవ్రంగా లేకపోవడం కనబడింది.) ఎన్నాళ్లో కాలేదు, కేరళలో శ్రీ నంబూద్రిపాద్ ప్రభుత్వంతో సంబంధాలు, ఈనాడు పశ్చిమబెంగాల్ యు.ఎఫ్. మంత్రివర్గంతో సంబంధాలు కనబడుతున్నంత అధ్వాన్నంగా ఉన్నాయని అనుకున్నారు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వంతో సంబంధాలు బాగుచేయలేనివిగా ఉన్నట్లు కనబడుతున్నాయి. బహుశా అవి కూడా అంత బాగుచేయలేనివిగా ఉన్నాయని ఆనాడు అనుకున్నారు.

దీనికితోడు దేశంలో ఇప్పుడారిలోపడ్డ అతివిప్లవవర్గం ఒకటి ఉన్నది. వారు రాష్ట్రాలు తామే ఒక శాసనం తయారు చేసి వాటని,

(మిగతా 6 వ పేజీలో)

కేంద్ర విధానాలలో మార్పు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 23 : దేశంలో హెచ్చుతగ్గులు లేని సమతల అభివృద్ధి సాధించడానికి కేంద్రప్రభుత్వం విధానాలలో మార్పు కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరారు. కాంగ్రెసేతర ముఖ్యమంత్రులలకంటే తాము జాతీయాభివృద్ధి మండలిలో గట్టిగా మాట్లాడామన్నారు. కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ కూడా విధానాలలో మార్పు కోరారు. అయితే వేరు ప్రయోజనం కోసం అని శ్రీ రెడ్డి అన్నారు.

వచ్చినా, ఖచ్చితమైన అభిప్రాయాలు చెప్పవలసివచ్చినా, అప్పుడు ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొని, చిన్న పెద్దల మనస్సులను, హృదయాలను ఆకర్షించాలి. విమర్శించవచ్చును, కాదనవచ్చునుగాని, మనసునొచ్చేలా ఎవరినీ దూషించరాదు. ఎవరైతే ఒక్క దశలో నొప్పిని పొందారో అందుకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను. మనకు కావలసింది విగ్రహం. వాదోపవాదాలు కాదు. రాష్ట్ర సమగ్రతను పరిరక్షించుకోవడానికి తెలంగాణా కాంగ్రెసు సభ్యులు చేసిన చర్చలు, సిద్ధాంతాలకనుగుణమైన సూచనలకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

జంటనగరాల మార్క్సిస్టుల నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 23 : ప్రత్యేక తెలంగాణా రాష్ట్రసాధనకు పోరాటం సాగించుటకు జంటనగరాల మార్క్సిస్టు కమ్యూనిస్టుల సభ ఒకటి నిన్న తీర్మానించినట్టు, తెలంగాణా ప్రజాసమస్యలకు అనుగుణం కాబట్టే ఇలా నిర్ణయం తీసుకొన్నట్టు, తెలంగాణా మార్క్సిస్టుల పోరాటం అధ్యక్షులు శ్రీ ఎమ్. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆర్థిక సంఘం నివేదికనుబట్టి నాల్గవప్రణాళికలో మార్పులు

—డి. ఆర్. గాడ్గిల్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 :

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న పార్లమెంటుకు సమర్పించిన 24368 కోట్ల రూపాయల పెట్టుబడితోకూడిన నాల్గవ ప్రణాళిక ముసాయిదా ఈ సంవత్సరాంతంలోగా తుది రూపం ధరించగలదు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ డి. ఆర్. గాడ్గిల్ నిన్న గోష్ఠిలో విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ పై విషయం వెల్లడించారు.

రాబోవు కొద్ది మాసాల్లో అందనున్న ఆర్థిక సంఘం తుదినివేదిక వివరాలు అందిన తర్వాత కేంద్రం పన్నులలో రాష్ట్రాల వాటా పెంపుదల, రాష్ట్రాల బకాయిల చెల్లింపు వాయిదా మొదలగు అంశాలపై పరిస్థితి స్పష్టం కాగలదని. అప్పుడు ప్రణాళికా సంఘం, ప్రభుత్వం అన్నిటి పరిశీలనపై "మొత్తంమీద ఒక అభిప్రాయానికి వచ్చి" ప్రణాళికలో సర్దుబాట్లు చేయగలదని ఆయన తెలియజేశారు.

రాష్ట్రాల ప్రణాళికల పరిమాణం పెంచాలన్న ముఖ్యమంత్రుల కోర్కెను గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఆర్థికసంఘం నివేదికలు అందించిన తర్వాతనే, ఈ విషయంలో ఏమైనా చేయడం సంభవం అవునా? కాదా? అన్న విషయం స్పష్టం కాగలదన్నారు. అప్పుడు రాష్ట్రాల రెవిన్యూలోటు సంగతి ఏవిధంగా ఉంటుందో మనకు తెలుస్తుందని, కేంద్రనిధుల నుంచి ఏమి జరిగేందుకు అవకాశమున్నదీ తెలుస్తుందని ఆయన అన్నారు. బకాయిల చెల్లింపు వాయిదా విషయమై నిర్ణయంతో పాటు పరిస్థితి స్పష్టమైనప్పుడు రాష్ట్ర ప్రణాళికలకు అదనంగా చేర్చడం ఎంతవరకు సాధ్యమన్న విషయమై ఒకఅభిప్రాయానికి రావడం జరుగుతుందని, సాధ్యమైనంతమేరకు మార్పులు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఆర్థిక సంఘం నివేదికను పురస్కరించుకొని కొంత చేసే సర్దుబాట్ల ఫలితంగా నాల్గవ ప్రణాళిక స్వరూపంలో పెద్ద మార్పులు సంభవిస్తాయా? అని ప్రశ్నించగా, అలా జరగదని అక్కడక్కడ సర్దుబాట్లు మాత్రం జరుగుతాయని అన్నారు.

జోర్డాన్ రాడార్ కేంద్రాలు ధ్వంసం

ఇజ్రేల్ విమానదాడి ఫలితం

జెరూసలెం, ఏప్రిల్ 23 : దక్షిణజోర్డాన్‌లో గల రెండు రడార్ కేంద్రాలను ఇజ్రేలు జెట్ విమానాలు నాశనం చేశాయని ఇజ్రేల్ సైనిక కార్యాలయం ప్రకటించింది. జోర్డాన్ సరిహద్దులోపల 25 మైళ్ల దూరం చొచ్చుకుపోయి ఆ దాడి చేశాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సూయజుకాలువలో ఈజిప్టు చేస్తున్న ఉల్లంఘనలకు ప్రతీకారంగా ఒక చర్య తీసుకున్నామని కూడా ఇజ్రేల్ ప్రకటించింది.

---:o:---

విజయవాడ బస్సు డిపోవద్ద ప్రమాదం

విజయవాడ, ఏప్రిల్ 23: విజయవాడ బస్సుడిపో ముఖద్వారంవద్ద నేడు ఆర్. టి. సి. బస్సు ఒకటి గోడను ఢీకొని ప్రమాదానికి గురియైనది. ఈ ప్రమాదంలో చిక్కుకున్న ఒక వ్యక్తి మరణించాడు.

67 68లో రు 90కోట్ల జౌళి ఎగుమతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 : బ్రిటన్‌లో అనుకూల పన్ను విధానం లేకపోవడం వల్ల ఇబ్బందులు కలిగినప్పటికీ, 1967–68 సం.లో భారతదేశపు జౌళి ఎగుమతులు 90.71 కోట్ల రూపాయలకు పెరిగినట్లు విదేశీ వాణిజ్య మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోకసభలో ప్రకటించారు.

1966–67 సంవత్సరంలో భారత దేశపు జౌళి ఎగుమతులు 84 కోట్లు అని కూడ ఆయన చెప్పారు.

శ్రీ సోమాని అడిగిన ప్రశ్నకు శ్రీ భగత్ సమాధానం చెబుతూ, బ్రిటన్ విధించిన ఆంక్షలవలన భారతదేశపు ఎగుమతులు దెబ్బ తిన్నవని పేర్కొన్నారు. ఈ విషయమై బ్రిటన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన అన్నారు.

పి. ఎల్. 480 పథకం కింద ప్రత్తి దిగుమతిని ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తున్నట్లు కూడా మంత్రి తెలిపారు. 1967—68లో అమెరికానుండి 44.59 కోట్ల రూపాయలమేరకు ప్రత్తి దిగుమతులు చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.

నేపాల్ నుంచి దొంగ రవాణా

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 - నేపాల్‌లో పరిశ్రమలు నెలకొల్పబడిన భారతీయులు, ఆ దేశం ఇస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని ఆ పరిశ్రమల ఉత్పత్తులను భారత్‌కు దొంగతనంగా రవాణా చేయడం నేపాల్‌కు వాస్తవమైన పారిశ్రామికీకరణ కాబోదని, భారత ఆర్థిక విధానాలను చికాకుపరచడం కాగలదని నేపాల్ ప్రభుత్వం గ్రహించింది భారత్ ఏమనుకొని వచ్చినట్టు విదేశ వాణిజ్యశాఖమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

భారతీయ వర్తకుల బ్లాకు మార్కెటింగ్ కార్యకలాపాలను నేపాల్ ప్రభుత్వానికి తెలియజేయాలని శ్రీనాథ్‌పై సూచించారు.

పాకిస్థాన్‌లో ఎన్నికల విషయం:

లాహోర్, ఏప్రిల్ 23 . పాకిస్థాన్‌లో పరిస్థితులు అనుకూలించగానే సాధ్యమైనంత తొందరలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని అధ్యక్షుడు యాహ్యాఖాన్ ప్రకటించారు.

8వ కాలం తరువాయి

క్రైస్తవులు— హిందువులకంటె—విశాల ఉదార భావంతో మెలగాలని ప్రకటించే ధైర్యం, సాహసం, విజ్ఞత దానికి లేదు. ప్రభుత్వపు ఈ బుద్ధి మారనంత కాలం ముస్లిం, క్రైస్తవాదుల బుద్ధులలో మార్పు రాదు. ప్రభుత్వపు బుద్ధి,ముస్లిం, క్రైస్తవాదులబుద్ధులూ ఇలాగే ఉంటే — నష్టపోయేది హిందూ సమాజము. ఈసమాజములోని— దేశములోని జాతీయత, బలహీన హిందువేతరు లందరి లోను ప్రత్యేకతా భావన. మాటకు ముందు ప్రభుత్వం 'కమ్యూనల్' అని నిందిస్తూం దేమోనని వెరువక— దేశంలోని సంఘాలూ, మేధావులూ, ప్రభుత్వ 'సెక్యూలర్' శబ్దం ముసుగునమాటున దాగి ఉన్న ప్రభుత్వ స్వరూపాన్ని బహిర్గతం చేస్తూ దాని ధోరణిలో మార్పు తేవాలని— ప్రభుత్వం సూదా విజ్ఞతతో ఆత్మసంస్కరణను పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(విజయవాడ) — పి. వి. రామశర్మ.

లేఖలు

శ్రీ లచ్చన్న విజయవాడ ప్రసంగం

అయ్యా!

ఏప్రిల్ 10 వ తేది ఆంధ్రపత్రిక 5వ పేజీ 3, 4 కాలములందు టూకీ భాగంలో తెలంగాణా విడిపోతే ఇప్పట్లో ఆంధ్రాభివృద్ధిలేదు అనే శీర్షికక్రింద వచ్చిన వార్తలో 4 వ కాలం 3 వ పేరాలో చివర, రెడ్లంతా ఏకం అయినప్పుడు కమ్మవారంతా ఏకం కావాలనుకోవటం రాజకీయకాని, కులతత్వంకాదు అని నేను అన్నట్లుగా ప్రచురితమైనది. ఈ వార్త నే చెప్పిన సందర్భాలకు పూర్తివిరుద్ధమైనదేకాక, అనవసరమైన అపార్థానికి అవకాశమిస్తున్నది. ఇది ప్రజలలో దురభిప్రాయము నకు తావిస్తుంది. నేను ప్రకటించిన అభిప్రాయాన్ని యీ క్రింద వివరిస్తున్నాను.

వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం జరగటంలేదుగనక, ప్రత్యేక తెలంగాణా కావాలన్న ఆందోళన ప్రారంభమైనది. కాని...ఈనాడు సమాజంలో వెనుకబడిన తరగతులకు ఎన్నో అన్యాయాలు జరుగుచున్నప్పటికీ ఎవరూ మాట్లాడటంలేదు. ఏమిటీ అన్యాయమని వాళ్లంటివారు అడిగితే, దానిని కులతత్వమని ప్రతిఘటిస్తున్నారు. కాని...మంత్రివర్గాల లోను, మిగతా అనేక సంస్థలలోను రెడ్లు, కాపులు, రాజులు, కమ్మవారు— వారి వారి కులాల ప్రాబల్యాల నిమిత్తం ఆ యా కులాల నాయకులు— మనమంతా ఏకం కావాలి — అంటూ చేస్తున్న సభలు, ఆందోళనలు నేటి కాంగ్రెసు పరిపాలనలో పోషకులుగా వెలువడి అవలుస్తున్నవి. ఇదీ యీనాటి దుర్వ్యవస్థ.

ఇదీ నేనన్నది. పాఠకులు గమనించగోరెదు.

(హైదరాబాదు) గౌతు లచ్చన్న, (ఎం.ఎల్.ఏ)

* * *

తెలుగువారికి ఆత్మపరిశోధన

అయ్యా,

తే: 20—4—69 తేది నాడు మీరు వ్రాసిన సంపాదకీయము చదివిన ఏ తెలుగువాడయినా— (అతడు అధికారములో ఉన్నవాడ కానీ,— అనధికారిగానీ— తెలంగాణా వాది అయినా కాక పోయినా) ఆత్మ పరిశోధన చెసికొనలేకపోతే వాడు తెలుగు వాడు అని చెప్పుకోటానికి అనర్హుడు. పరమ కిరాతక కృత్యాలువేసే దుండగుల ఆటలు ఎప్పటేల కుటుంబాలకు ప్రాణసంకటములుగా తయారయినా యోచెప్పలేము. ఇప్పటికయినా కన్నుల తెరచి తామువుచేసిన దుండగులకు పశ్చాత్తాపం చెంది— ఇట్టిఅసభ్య— అసహ్య అనాగరికపు చర్యలు విడిచి తెలుగు జనులు మానసిక పరివర్తన పొందగలరని ఆశిస్తున్నాను.

(పిఠాపురం) కె. సుబ్బారావు.

---:o:---

మత వ్యవహారాలు :

ఆకాశవాణి

అయ్యా,

భారతదేశంలో మత వ్యవహారాలలో ప్రభుత్వ మనస్తత్వం ఎలా ఉంటున్నదో నిరూపించు ఈ క్రింది 'ఆకాశవాణి' వార్త ధోరణిని మీ పత్రిక ద్వారా ప్రజల దృష్టికి తీసుకుపోవలెనని దీనిని వ్రాస్తున్నాను.

30—3—1969 ఆదివారం ఉదయం గం. 7.00లకు వెలువడే తెలుగువార్తల ప్రసారంలోని ధోరణి 'దేశమంతా మొహరం ఉత్సవం జరిగింది. కులమత వర్గవిచక్షణ లేకుండా ప్రజలంతా పాల్గొన్నారు....' అదే ప్రసారంలోని మరొక వార్త 'ఇండోర్‌లో హిందువుల సమ్మేళనం జరిగింది' ఆ వార్తా ప్రసారంలో గమనించదగిన అంశం. హిందువులకు సంబంధించిన విషయం తమది కాదన్నట్లు—కేవలం 'వార్త' అయినట్లు, 'హిందువుల సమ్మేళనం'అనటం, మొహరం' మాత్రం యావత్ప్రజానీకానిది, దేశానిది, తమదీ అయినట్లు ఆత్మీయత వ్యక్తం కావడం. అంతేకాదు—మొహరంకు ఇచ్చిన 'రిఫరెన్సు' 'శ్రీరామ నవమికి' యివ్వక పోవటం గమనార్హం. 'మొహరం' లో హిందువులు కూడా పాల్గొన్నారని రేడియో ప్రచారం చేయటం కనిపిస్తుందిగాని శ్రీరామ నవమి ఉత్సవాలలో 'ముస్లిం' క్రైస్తవులు పాల్గొన్నారని ప్రసారం చేయగల అదృష్టానికి మాత్రం అది (అదేమిటి?— ఈ దేశం) నోచుకోలేదు, ఇవన్నీ చిన్న విషయాలుగా కనిపించవచ్చుగాని, భారతదేశంలో మతవర్గముల మధ్య సంబంధాలూ, పరిస్థితులూ దీనిపై ఆధారపడి ఉంటున్నాయి.

ప్రభుత్వం అనగానే— అది హిందువులకు దూరంగా ఉంటూ క్రైస్తవ, ముస్లింలను కౌగిలించుకునే వ్యవస్థగ తయారైంది. దానికి ఈ ప్రవర్తనలో సహజత్వం కూడా లేదు. ముస్లిం పండుగల్లో హిందువులు పాల్గొనడం దాని దృష్టిలో వాంఛనీయం. అయితే హిందువుల పండుగలలో ముస్లింలూ, క్రైస్తవులూ పాల్గొనటం అవాంఛనీయం. ముస్లింలూ,

(మిగతా 5 వ కాలంలో)

దినఫలం

నూతన వ్యవహారాలకు: ఏప్రిల్ 24 గురువారం—మధ్యాహ్నం గం 12.9 వరకుతిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. 25 శుక్రవారం—తిథి మంచిది కాదు. మధ్యాహ్నం గం 12.31 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ప్రయాణాలకు: ఏప్రిల్ 24 గురువారం మధ్యాహ్నం గం 12.9 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. (ఉదయం గం 9.50 వరకు సిద్ధయోగం మంచిది. తరువాత శుభయోగం మంచిది.)

25 శుక్రవారం—తిథి మంచిది కాదు. మధ్యాహ్నం గం 12.31 వరకు నక్షత్రం మంచిది. (ఉత్పాతయోగం మంచిదికాదు.) తరువాత మంచిది కాదు. (మృత్యుయోగం మంచిదికాదు.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును, గమనించవలెను.)

జన్మదినఫలం: ఏప్రిల్ 24 ఈసంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఇది వరకు మీ యెడల శుభావంగా ఉన్నవారు కూడా యిప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. సాహసముతో కూడినట్టి పోరాటం మొత్తం మీద లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

24.4.1969 గురువారం

శక సం. 1891 వైశాఖ మాసం—4

మేషం

సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. సాటివారిలో గౌరవం లభించగలదు. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. భరణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వ్యాపారంలో పాటివారి పోటీని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

మిథునం

భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. కుటుంబ వ్యవహారాలు సంతృప్తి కరంగా ఉంటాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

ఇది వరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగి పోతాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. బంధు మిత్రులను కల్సు కొంటారు. పుష్యమీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రతగ వ్యవహరించడ అవసరం.

సింహం

అన్ని వ్యవహారాల్లోను ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం తగదు. అధిక వ్యయం జరుగుతుంది. పుబ్బానక్షత్ర జాతకులు మిగిలిన వారి కంటే జాగ్రతగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

వృత్తిలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. హస్తా నక్షత్ర జాతకులు మాత్ర జాగ్రతగా వ్యవహరించడం అవసరం.

తుల

వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది. విశాఖానక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

వృశ్చికం

ఇది వరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాలో అనుకూలత లభిస్తుంది.నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. అనూరాధానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

ధనుస్సు

లాభదాయకమైన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడుతుంది. సాహసంతో కూడిన వ్యవహారాల్లో బోజ్యం చేసుకోవడం తగదు. ఆందోళన కలుగుతుంది. పూర్వాషాడా నక్షత్ర జాతకులు మిగిలినవారి కంటే జాగ్రతగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకుంటారు. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలుసంతృప్తికరంగా నెరవేరుతాయి. ఉత్తరాషాడా నక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

కుంభం

ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం అధికం కాగలదు. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. శతభిషా నక్షత్ర జాతకులు జాగ్రతగా వ్యవహరించడం అవసరం.

మీనం

వ్యాపారంలో మీరు యిది వరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. నూతన వ్యవహారాలు లాభించగలవు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఉత్తరాభాద్రానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

—మహేష్

హైదరాబాద్‌లో ఆర్.టి.సి. బస్సు డిపోవద్ద ఒక బస్సు ... , ఆగివున్న బస్సు ...

భారత్ - టిబెట్ సరిహద్దులో చైనా సైనిక స్థావరాలు

దలైలామా కార్యాలయం వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

భారత్ టిబెట్ సరిహద్దులో చైనా తన సైనిక దళాల సంఖ్యను ఇతోధికం చేస్తున్నదని దలైలామా ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

గత ఫిబ్రవరిలో టిబెట్‌నుంచి తప్పించుకొనివచ్చిన కాందిశీకులు తెలిపిన సమాచారాన్నిబట్టి, నేపాల్ వర్తకులు చెప్పిన విషయాలనుబట్టి టిబెట్‌ను చైనీయులమయం చేసే కార్యక్రమాన్ని చైనావారు ఉధృతం చేశారని, టిబెట్ అంతటా ముఖ్యంగా భారత్-టిబెట్ సరిహద్దులో పెద్ద యెత్తున సైనిక స్థావరాలు నిర్మిస్తున్నారని టిబెటన్ బులిటెన్ అనే మాసపత్రిక ప్రకటించింది.

చైనీయులు సరిహద్దులలో అధిక సంఖ్యలో గస్తీ చౌకీలను ఏర్పాటు చేశారని, ఫారిజాంగ్, అమాంగ్ (భూటాన్ సరిహద్దు సమీపంలో) లాంటి అనే చోట్ల కొత్తగా సైనిక స్థావరాలు వెలిశాయని ఈ పత్రిక వెల్లడించింది.

ఈ ప్రదేశాలలో సైన్యాధికారుల అనుమతి పత్రం లేకుండా చైనా పౌరులనుకూడా వెళ్ళనివ్వడంలేదు.

విమాన ప్రమాదం సంఘటన

44 మృతదేహాలు

కలకత్తాకు కొనిరాక

కలకత్తా, ఏప్రిల్ 23: ... ఇండియన్ ఎయిర్‌లైన్స్ ... 44 మంది ...

'ఇండియన్ ఎయిర్‌లైన్స్' ...

మాతృదేవత కాదు మారణ పిశాచి!

7 గురు బిడ్డల్ని చంపిన తల్లి

మెహబూబ్‌నగర్, ఏప్రిల్ 23: కన్నతల్లి కటిక పాషాణ హృదయంతో ప్రవర్తించిన అత్యంత హృదయవిదారకమైన దారుణమైన సంఘటన 15 సం.ల తర్వాత ఆమె నోటివెంటనే లోకవిదితమైనది.

తనకు పుట్టిన 7 గురు సంతానాన్ని పసికూనలుగానే "చంపివేశానని" ఆ తల్లి స్వయంగా పోలీసులకు విన్నవించింది. పోలీసులు ఇరువురు బిడ్డలకు చెందిన 'అస్థులు' మాత్రం ఆ ఇంటి తోటలో దొరికాయి.

ఆ స్త్రీ పేరు పోలీసులు చెప్పలేదు. లేడీ 'యస్' అని మాత్రం పేర్కొన్నారు.

15 సం.ల క్రితం ...

రాష్ట్ర ప్రజల మైత్రి సాధ్యం

ప్రతాపరెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23: ... లోని నివాసుల ఏప్రిల్ 20 వ తేదీన కమ్యూనిటీ హాలులో సమావేశం జరిపారు. ... సంఘాధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

మొదట్లో శ్రీ వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజా సమైక్య సంఘటన సభ్యులను సదస్యులకు పరిచయం చేశారు. కమ్యూనిటీ హాలు రెండువేలమంది సభికులతో క్రిక్కిరిసిపోయింది.

ప్రజాసమైక్య సంఘటన అధ్యక్షుడు శ్రీ కె. ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర సమైక్యత, సమగ్రతల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. నాలుగు కోట్ల తెలుగు ప్రజల ఏక భాష, ఏక సంస్కృతిని విభజించడం సాధ్యంకాదని ఆయన అన్నారు. రైతులు, సామాన్య ప్రజలు తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి ఇవ్వడం పట్ల సుముఖులుగా లేరని ఆయన చెప్పారు. విశాలహృదయులైన రాజకీయవాదుల వాదులతోపాటు ప్రత్యేక తెలంగాణాకోసం కేకలు పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

శ్రీ సుందర్‌లాల్ హజారీ మాట్లాడుతూ, ఆంధ్రా వెళ్ళి అన్న నినాదం శోచనీయమన్నారు. అందరం భారతీయులమేనని, ... జాతివ్యక్తిత్వాన్ని కాపాడాలని ఆయన చెప్పారు.

శ్రీ ... మాట్లాడుతూ, సమైక్యతకు ... వివరించారు.

...

తెలంగాణా వారికి ముఖ్యమంత్రి పదవి

కాంగ్రెస్ సభ్యుల సదస్సులో విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ ..: శ్రీ ... తెలంగాణా ... ముఖ్యమంత్రి పదవిని నిర్వహించిన ఆంధ్రులు శ్రీ ... సంజీవరెడ్డి, శ్రీ ... తెలంగాణాలో ప్రారంభమైన ఉద్యమం ... గాంధీభవన్‌లో ... చెప్పారు.

తాము విశాలాంధ్ర కోసం కృషిచేసినవారమని తమమాట వినాలని మొరపెట్టుకొంటున్నామని అన్నారు.

శ్రీ ... వెంకటకృష్ణారావు ... తెలంగాణా వారికి ముఖ్యమంత్రి పదవి ... ముఖ్యమంత్రి ...

శ్రీ ... (ఎం.పి.) ప్రజలు ... అన్నారు. శ్రీ పరకాల శేషావతారం ...

తెలంగాణా ప్రాంతం ... తెలంగాణా ... ఆంధ్రులు ...

శ్రీ రామచంద్రారెడ్డి ... ప్రత్యేక తెలంగాణా కాదని అన్నారు.

ప్రణాళికా క్రమంపై వార్షిక నివేదికలు

పార్లమెంటరీ కమిటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: ...

అగ్నిప్రమాదంలో స్త్రీ మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 23: ... నగర్ జిల్లాలోని లక్ష్మీపల్లిలో గత ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒక కుంటి స్త్రీ కాలిపోయి చనిపోయింది.

ఆరు యిళ్ళు, తొమ్మిది పశువులకొట్టాలు తగులబడి పోయాయి. ఆస్తినష్టం రు 15 వేలు ఉంటుందని అంచనా.

కాంగ్రెస్ విధానాలకు కొత్త స్వరూపం

(1 వ పేజీ తరువాయి)

... 1967 ఎన్నికల ... 50 మంది ...

కాంగ్రెసు మహాసభలో హరిజనులచే వంటకాలు

అస్పృశ్యతా నివారణకు ... సింగ్ ...

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: ...

ఇందిరాగాంధి వివరణ

(1 వ పేజీ తరువాయి)

...

ఆకాశవాణి

శుక్రవారం, ఏప్రిల్ 25

హైదరాబాద్ ఎ

(... మీ)

... 6.55 భక్తి ... 7.10 ... 7.40 ...

హైదరాబాద్ బి

(కడప- 353.3 మీ)

(విశాఖపట్నం- 322.6 మీ)

సా:- 5.55 నుండి రా:- 10.35 వరకు.

(283 మీ)

ఉ:- 6.30 వందేమాతరం 6.45 ... 7.00 ...

మ:- 2.00 ... 2.20 ...

రా:- 8.30 ... 9.00 ... 10.00 ... 10.30 ...

విజయవాడ

(357.1 మీ)

ఉ:- 6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 ...

మ:- 12.30 ... 1.00 ... 1.40 ...

సా:- 5.55 ... 6.05 ... 6.25 ... 6.35 ... 7.15 ... 7.30 ... 7.45 ... 8.15 ... 8.45 ... 9.15 ... 9.30 ... 10.35 ...

... 7.15 ... 7.40 ... 8.30 హైదరాబాద్‌నుంచి.

మ:- 12.30 ... 1.00 ... 1.40 ...

సా:- 6.30 ... 6.15 ... 6.30 ... 7.15 ... 7.45 ... 8.15 ... 9.15 ... 9.30 ... 10.35 ...

మద్రాసు

(416.7 మీ)

ఉ:- 6.00 వందేమాతరం 6.45 నాదస్వరం 7.30 ... 8.00 ... 8.45 చిత్రగానం 9.15 ... 9.45 ... 10.00 ... 10.30 ...

మ:- 12.30 ... 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్య ...

సా:- 5.30 ... 5.45 ... 6.30 ... 6.45 ... 8.00 స్త్రీలకు ... 8.15 ... 9.15 ... 11.00 ...

— — o:o— —

ప్రత్యేక తెలంగాణా విద్యార్థి ఐక్యకార్యాచరణ సంఘం

... 19 వ తేదీ ...

నంద్యాల పురపాలక కార్యదర్శి శ్రీ ... రామారెడ్డిని బదిలీచేసి శ్రీ నారయ్యస్వామిని ఆదోని పురపాలక కార్యదర్శిగా నియమించారు.

వివరములకు:
సికింద్రాబాదు
18/184 రాష్ట్రపతి రోడ్
విజయవాడ
27-23-24 గోపాలరెడ్డి రోడ్
గవర్నరుపేట
విశాఖపట్నము
క్రైగ్‌కోర్టు, పోర్టుస్ట్రీట్

బెస్టు & కాంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు

VOLTAS

ఈ కాంట్రాక్టు కాగితంకోసం సంవత్సరంలో ఒక పర్యాయం మాత్రమే డబ్బు కట్టండి.



తదుపరి, మీ వోల్టాస్ ఎయిర్ కండిషనర్‌కు ఏమి అవుసరమైనా అన్నీ ఉచితంగా లభిస్తాయి.

మీరు వోల్టాస్ వారిచే తయారుచేయబడిన క్రిస్టల్ ఎయిర్ కండిషనర్ కొనగానే మీకు ... 100% గ్యారంటీ

దాని అర్థం మీ క్రిస్టల్ ...

ఓవర్ హాలింగ్ ...



వోల్టాస్ వారి తయారీ- క్రిస్టల్ ...

వోల్టాస్ లిమిటెడ్.

... 303 విజయవాడ ...

కేంద్రం-రాష్ట్రాల సంబంధాలు

(4వ పేజీ తరువాయి)

కేంద్రాన్ని ఒకవిధమైన ఏదేశీ ప్రభుత్వంగా చూడాలని అంటున్నారు. కోరిన పెన్నులను [illegible] కేంద్ర బాధ్యతగా ఉండాలని వారు అంటున్నారు. ఈ ప్రతిపాదన [illegible] ప్రజలలో అనేకుల జాతీయ [illegible] వేసే ఏటు [illegible]

ఇదిలా వుండగా, రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలని కోరితే — కేంద్రానికి దానంతటదే బలం తగ్గిపోతుందని, అది అనైక్యతకు దారితీస్తుందని భావించడంలో అర్థం లేదు. [illegible] నలుగురు ఇలానే అనుకుంటున్నారు. కేంద్రం తన అవసర [illegible], బాధ్యతలకు భంగం వాటిల్ల [illegible] రాష్ట్రాల వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం మానివేసి ప్రయోజనాన్ని పొందగల రంగాలు అనేకం ఉన్నాయి. కాకుండా, రాజ్యాంగంలో వ్రాసి పున్నదానితో కన్నా దేశ ప్రజలు ఇచ్చేంగా యిచ్చే [illegible] యంతో కేంద్రం యొక్క బలం ఎక్కువగా ముడిపడుకుని ఉన్నది.

* * *

పైన చెప్పిన విషయాలు మరీ తేలిక చేసి చెప్పినవికావు, మితిమీరిన ఆశాభావంతో చెప్పినవికావు అని నిరూపించే అంశం ఒకటి ఉన్నది. అదేమిటంటే, ఇంతవరకు కేంద్రం, కొన్ని రాష్ట్రాల మధ్య సంఘర్షణకు కారణమైన ప్రత్యేక సమస్యలన్నీ రాజ్యాంగపు పరిధిలోనే పరిష్కారం చేసుకోగలవని స్పష్టం అవుతున్నది.

కాంగ్రెసేతర ప్రభుత్వాలతో కేంద్రం వారి సంబంధాలను విశ్లేషించడంలో [illegible] ఇప్పటికే బహిరంగంగా ఎంతో చర్చ జరిగింది. [illegible]

[illegible]

సమిష్టి సప్పంబంధాలకు ఆధారపడి [illegible] కనబడుతున్నాయి. [illegible] సన్నిహిత [illegible] ఎంతో [illegible] అవసరం. [illegible] యు. ఎస్. ప్రభుత్వం [illegible] పరిస్థితి అధ్వాన్నంగా తయారైందంటే [illegible] యు. ఎస్. ప్రభుత్వానికి జవాబుదారీ చాలా ఉన్నది. కాని కేంద్రం వారి జవాబుదారీతనం తక్కువా ? యు. ఎస్. ప్రభుత్వం బంద్‌కు సహాయపడి సాంకేతికంగా రైల్వేలు, విమానాలవంటి కేంద్ర సర్వీసులు సాఫీగా నడిచేట్టు చూడాల్సిన కర్తవ్యాన్ని పాటించలేదు. కాని కాశీపూర్ కాల్పుల విషయమై దర్యాప్తుకు ఉత్తర్వు చేసేముందు కేంద్రం, రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రతించ డానికి ఒప్పుకోలేదు. ఇది రాష్ట్రంతో సత్సంబంధాలకు ఏమంత దోహదం ఇవ్వదు. బంద్‌ను నిర్వహించడంలో రాష్ట్రప్రభుత్వం కాశీపూర్ ఉదంతంపట్ల మితిమీరిన ధోరణి (ఓవర్ రియాక్టింగు) ప్రదర్శిస్తున్నదని అన్నారంటే, ఆ వర్ణన శ్రీ చవాన్, తదితరులు తర్వాత చేసిన ప్రకటనలకు కూడా వర్తిస్తుంది.

పశ్చిమబెంగాల్ నుండి కేంద్ర రిజర్వు పోలీసులను ఉపసంహరించాలని శ్రీ జ్యోతి బాసు కోరారు. ఆయనకోర్కె సమర్థనీయం కాదని నిరాక్షేపణీయంగా చెప్పుకోవచ్చును. కేంద్రానికి చెందిన సాయుధ బలాల నన్నిటినీ దేశంలో ఎక్కడో అక్కడ ఉంచాలి. సాయుధ బలాలకు సంబంధించిన ఏర్పాట్లను కేంద్రం మాత్రమే నిర్ణయించాలి. సాధారణంగా రాష్ట్రప్రభుత్వం తన సహాయం కోరినప్పుడు లేక తనకు ప్రత్యేకంగా అప్పగించబడిన కేంద్ర ప్రాజెక్టును లేక స్థావరాన్ని కాపలి కాస్తున్నప్పుడు తప్పించి కేంద్ర రిజర్వు పోలీసులు చర్య తీసుకోరు. ఈ విషయాన్ని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. కాని కేంద్ర పోలీసులను [illegible]

[illegible]

[illegible] వ్యయ విధానం [illegible] భారతదేశానికి, అమెరికాకు ఒక తేడా ఉన్నది. భారతదేశంలో ఆధారపడదగిన సమైక్య వ్యయాధికారవర్గం ఉన్నది. భారత వ్యయమూర్తులు అనాదినుండి స్వతంత్రంగా వ్యవహరిస్తూ వస్తున్నారు.

కొన్ని మార్పులు కేంద్రం, రాష్ట్రం [illegible]

ఉష్ణోగ్రాంతలో వైఫల్యం

మొదటి మూడు ప్రణాళికల అమలు పరిస్థితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 : [illegible] ఎక్కువ మొత్తాలు [illegible] లక్ష్యాలకు [illegible] ప్రణాళికా సంఘం [illegible] వార్షిక ప్రణాళికపై [illegible] షీట్ తెలుపుతున్నది.

[illegible] ప్రధానరంగాలలో [illegible] తీసుకోవడంలో [illegible] నిర్మాణపు ఖర్చులు [illegible] శక్తి వినియోగంలో వైఫల్యం కొట్టవచ్చి నట్టు [illegible] అంశాలు.

[illegible] కావలసిన విధంగా తీసుకోబడలేదు. ప్రభుత్వ సంస్థలు [illegible] అధికంగా [illegible] పొందలేదు.

[illegible] మొదటి నాలుగేళ్ళలో 20 శాతం పెరిగింది. [illegible] 5.7 శాతం తగ్గింది. 1966-'67 లో [illegible] 1.1 శాతం [illegible] 1967-'68లో [illegible] 9 శాతం పెరిగింది.

1968-'69లో [illegible] 3 శాతం [illegible]

1965-66 లో [illegible] ఆదాయం 1960-61లో వున్నవిధంగానే వున్నది. జాతీయాదాయం స్వల్పంగా పెరిగినా, జనభా పెరుగుదలరేటు 2.5 శాతం వుండడంలో, ఆదాయం పెరుగుదల కనిపించలేదు.

విదేశీ సహాయంపై ఆధారం పెరిగి, లోటు దారీ ఆర్థిక విధానంపై అధికంగా ఆధారపడ వలసి వచ్చింది. ద్రవ్యోల్బణం ఒత్తిడులు పెరిగి, దేశంలో పొదుపు దెబ్బతిని, ఆర్థికాభివృద్ధికి వనరులు తగ్గిపోయినవి.

1965లో విదేశీసహాయం రద్దుకావడం, అప్పటికే క్లిష్టంగావున్న విదేశీమారకద్రవ్య పరిస్థితిపై ఎక్కువభారాన్ని మోపింది. ఆ సంవత్సరం ఆహారధాన్యాలు అధికంగా దిగుమతి చేసుకోవలసి రావడంతో ఈ భారం మరింత అధికమైంది. 1966 జూన్‌లో రూపాయి మారకం విలువ తగ్గించబడింది. 1967-68 లో చెల్లింపుల పరిస్థితి కొంత మెరుగుపడింది. 1968-69 లో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది.

ఇస్రేల్‌తో ముఖాముఖి చర్చలకు శ్రీ నాసర్ తిరస్కృతి

జోర్డాన్ రాజు సూచించిన 'శాంతి పథకాని'కే అంగీకరించాలని ప్రకటన

న్యూయార్క్, ఏప్రిల్ 23 : ఇస్రేల్‌తో అరబ్‌లు [illegible] సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసరు తిరస్కరించారు. ఇస్రేలు [illegible] జోర్డాన్ రాజు హుస్సేయిన్ ప్రతిపాదించిన [illegible] శాంతి పథకం [illegible] అంగీకరించాలని ఆయన కోరారు.

కైరోలో శ్రీ నాసర్ ఇచ్చిన ఇంటర్వ్యూను [illegible] అమెరికాలో టెలివిజన్‌లో ప్రసారం చేశారు. [illegible] ప్రకటించారు.

[illegible] శాంతి అనేది సమితి ద్వారా మాత్రమే [illegible] ఇస్రేలు తన రాజ్యవిస్తరణ కాంక్షను విరమించుకున్నప్పుడే సాధ్యపడగలదని ఆయన ఉద్ఘాటించారు.

ఇస్రేలుతో ముఖాముఖి చర్చలకు అంగీకరించటం అంటే ఓటమిని అంగీకరించటమే కాగలదని [illegible] జోర్డాన్ రాజు హుస్సేయిన్ ప్రతిపాదించిన ఆరు అంశాల శాంతిపథకాన్ని మొత్తంగా ఇస్రేలు అంగీకరించాలి. అట్లా ఈ పథకానికి ఇస్రేలు అంగీకరించగనే ప్రభుత్వ కాల్వ గుండా నౌకాయానం అనుమతించ [illegible] అన్నారు.

"అయితే ఈ శాంతి పథకం ఏకాండిగా ఆమోదించి అమలు చేస్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. లేనిపక్షంలో సమస్య ఇట్లాగే కొనసాగుతుంది" అని శ్రీ నాసర్ అన్నారు.

శాంతి అనేది ఒక పక్షానికి విస్తరణ కాంక్ష వున్నంతకాలం లేదా వుండటానికి అవకాశాలు ఉన్నంతకాలం యెంతమాత్రం రాదు అని ఈజిప్టు నాయకుడు అన్నారు.

పింఛను రేట్ల పెంపు కష్టం

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: పింఛను తీసుకునేవారిపట్ల ప్రభుత్వానికి పూర్తి సానుభూతి వున్నప్పటికీ, వనరుల కొరత కారణంగా పెన్షన్ రేట్లు బాగా పెంచడం కష్టమైన విషయంగా కనబడుతున్నదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ పి. సి. సేథీ ఇవాళ లోక్‌సభలో చెప్పారు.

అయితే యూనియన్ ప్రభుత్వం ఈ దిశలో స్పష్టంగా ప్రకటనను చేయజాలదని, లోకసభ సంఘం ఈ విషయంపై చేసిన కొన్ని సిఫార్సులు ప్రభుత్వం పరిశీలనలో పలవని ఆయన తెలిపారు.

శ్రీ ఎం. ఎల్. సోంధి లేవదీసిన అరగంట చర్చకు శ్రీ సేథీ సమాధానమిస్తూ, దేశంలో ప్రభుత్వోద్యోగాలలో పని చేసి పింఛను తీసుకొంటున్న వారి పెన్షన్ నెలకు అయిదు రూపాయలు పెంచినందువల్ల తమ ప్రభుత్వానికి [illegible]

[illegible] 1949 [illegible] 6 కోట్ల రూపాయలు, 10 [illegible] 8 కోట్ల రూపాయలదాకా [illegible] 25 రూపాయల [illegible] 1964 [illegible]

లారీ ప్రమాదంలో ఇద్దరి మృతి

గుడివాడ-పామర్రు రోడ్డుపై దుర్ఘటన

మచిలీపట్నం, ఏప్రిల్ 23: గుడివాడ—పామర్రు రోడ్డుమీద గత ఆదివారం తెల్లవారుజామున [illegible] వస్తున్న ఒక లారీ తాటిచెట్టుకు గుద్దుకొని పడిపోయిన ఫలితంగా లారీలో ప్రయాణం చేస్తున్న వారిలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరో [illegible] గాయాలు [illegible] వారిలో [illegible] కూడా వున్నాడు.

లారీ [illegible] ఒక [illegible] తగిలి ఆతరువాత ఒక తాటిచెట్టుకు గుద్దుకొని ఒక కందకంలో పడిపోయిందని తెలుస్తోంది.

లారీ డ్రయివరును అరెస్టు చేశారు.

ఉత్తర కొరియా ప్రాంతంలో అమెరికా యుద్ధ నౌకలు

సోవియట్ రష్యా విచారం

వాషింగ్టన్, ఏప్రిల్ 23 : అమెరికా గూఢచారి విమానాలకు రక్షణ కలిగించడానికి ఉత్తర కొరియా తీరానికి దూరంగా జపాన్ సముద్రంలో అమెరికా యుద్ధనౌకలు పెద్దసంఖ్యలో సమీకరించినందుకు సోవియట్ యూనియన్ విచారం వ్యక్తపరచింది.

—:o:—

పాక్‌లో భారత్ విమాన ప్రమాదం

జనరల్ యాహ్యాఖాన్ సంతాపం

రావల్పిండి, ఏప్రిల్ 23— తూర్పు పాకిస్తాన్‌లో మొన్నరాత్రి ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానం కూలిపోయి 44 మంది మరణించిన సంఘటనపై పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ యాహ్యాఖాన్ తన గాఢ సంతాపం తెలుపుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి నిన్న సందేశం పంపారు.

పాకిస్తాన్‌చే 188 భారతీయ పడవల విక్రయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 : 1965 లో భారత, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధం సందర్భంలో పాకిస్తాన్ స్వాధీనపరచుకున్న 188 పడవలను విక్రయించారని పాక్ పత్రికలలో వచ్చిన వార్తలనుబట్టి వాస్తవ విషయాలను తెలుసుకోవలసినదిగా భారత విదేశాంగమంత్రిత్వశాఖవారు పాకిస్తాన్‌లోని భారత హైకమీషనర్‌కు ఆదేశాలు పంపారు.

పాక్ పత్రికలలో వచ్చిన వార్తలు నిజమైతే, ఈ చర్య తాష్కెంట్ ఒప్పందానికి విరుద్ధమని, ఈ విషయమై భారతప్రభుత్వం, పాక్ ప్రభుత్వంతో సంప్రదించగలదని పేర్కొనబడింది.

కాశీపూర్ కాల్పుల సంఘటన :

మేజిస్ట్రేట్ జారీచేసిన అరెస్టు వారెంటుపై కలకత్తా హైకోర్టు స్టే

కలకత్తా, ఏప్రిల్ 23 : కాశీపూర్ తుపాకీ ఫ్యాక్టరీలో ఈనెల 8 వ తేదీన కాల్పులు జరిపిన ముగ్గురు వ్యక్తులను కోర్టులో హాజరు పరచాలని అలీపూర్ పోలీసు మెజిస్ట్రేట్ శ్రీ ఆర్. కె. [illegible] కలకత్తా సబ్ ఏరియా కమాండరు బ్రిగేడియరు [illegible] ఈనెల 16వ తేదీన జారీ చేసిన ఉత్తర్వుపై కోర్టు నిన్న తాత్కాలికంగా 'స్టే' మంజూరు చేసింది.

న్యాయమూర్తి ఎస్. సి. తాలుక్దార్ స్టే ఇచ్చారు. 24 పరగణాల జిల్లా మేజిస్ట్రేటు జారీచేసిన ఉత్తర్వును ఎందుకు రద్దు చేయకూడదో [illegible] న్యాయమూర్తి ఉత్తర్వు పంపారు.

బ్రిగేడియర్ [illegible] రిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి పై విధంగా తీర్పు ఇచ్చారు.

లోక్‌సభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 : కాశీపూర్ కాల్పుల సంఘటనకు సంబంధించిన కొన్ని సమస్యలపై కేంద్రానికి, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి మధ్య కొత్త చిక్కులు తల యెత్తినవని, కాని దీనిపై సంతృప్తికరమైన పరిష్కారం కదురుతుందని తాను ఆశి స్తున్నానని నిన్న లోకసభలో రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

సిల్లా మేజిస్ట్రేట్ జారీచేసిన అరెస్టు వారెంట్లను సైనిక కమాండర్ నిరాకరించారన్న వార్తను గురించి శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ (ఇండిపెండెంట్), మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ పై విధంగా చెప్పారు.

రాష్ట్రాలలో కేంద్రానికి చెందిన అనేక సంస్థలు కలవనీ వాటి క్రమంగా నడిచేటట్లు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని రాజ్యాంగాన్ని, ప్రస్తుత శాసనాలను అమలుపరిచే బాధ్యతను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకరించినప్పుడే ఫెడరల్ వ్యవస్థ సక్రమంగా నిర్వహించబడుతుందని స్వరణ్‌సింగు అన్నారు.

ఏప్రిల్ 23 వ తేదీలోగా కాశీపూర్ కాల్పులకు బాధ్యులైన ముగ్గురు సిపాయిలను కోర్టుకు హాజరుపరచాలని జిల్లా మేజిస్ట్రేట్ కలకత్తా సబ్‌ఏరియా కమాండర్‌కు వారంటు జారీ చేసినమాట వాస్తవమే నని, కమాండర్ హైకోర్టుకు వెళ్లారని మంత్రి తెలిపారు.

కలకత్తాలోని స్థానిక సైన్యాధికారులు హైకోర్టుకు వెళ్లే హక్కు కలదని ఆయన పేర్కొన్నారు.

[illegible] న్యాయమూర్తి [illegible] ప్రజలను ఎవరూ [illegible] ఇప్పటికీ రవీంద్ర సరోవర్‌వద్ద జరిగిన ఉపద్రవాల విషయమై [illegible] శ్రీ జ్యోతిబాసు చేసిన అసాధారణ ప్రకటనలు ఆయన ప్రభుత్వం యొక్క కీర్తిప్రతిష్ఠలకు భంగం కలిగించాయి. ఆ ప్రభుత్వంలో ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి దెబ్బతగిలింది.

[illegible] న్యూఢిల్లీలోని చాణక్యపురిలో రాష్ట్రప్రభుత్వాలకు 7 హోటళ్లు ఉన్నాయి. వాటిని 'గుజరాత్ ఎంబసీ', 'మద్రాసు ఎంబసీ' మున్నగు పేర్లతో పిలవటం ప్రారంభించిన కొందరు ఇప్పుడు మనస్సు మార్చుకున్నారు. కారణం ఏమిటంటే ఈ భవనాలలో ఎక్కడా సుంకంలేని మద్యం లేదు.

('స్టేట్స్‌మన్' సౌజన్యంతో)

సభలు-సమావేశాలు

[illegible] ఆర్థిక సహాయం [illegible] నాలుగు రోజులపాటు నిర్వహించనున్న [illegible] 14వ తేదీ ఉదయం [illegible] జరుగుతుంది.

* * *

కన్నడ సేవాసంఘం, విజయవాడ ఆధ్వర్యాన 27 వ తేదీ సాయంత్రం 6—30 గంటలకు [illegible] గ్రంథాలయంలో [illegible] కళాశాల విద్యార్థులచే నాట్య ప్రదర్శనం జరుగుతుంది

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి

[illegible], ఏప్రిల్ [illegible] ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి 29వ తేదీ మధ్యాహ్నం 2.55 గంటలకు [illegible] 30వ తేదీ [illegible] ఉంటారు. [illegible] 6.25 గంటలకు [illegible] బయలుదేరుతారు. [illegible] సర్క్యూట్‌హౌస్‌లో ఉంటారు. 9.30 గంటలకు బయలుదేరి గుడివాడ వెడతారు. రాత్రికి గుడివాడనుండి తిరిగివస్తారు. సర్క్యూట్ హౌస్‌లో ఉంటారు. మూడవ తేదీ 2.47 గంటలకు జి. టి. లో బయలుదేరి కాన్పూర్‌కు వెడతారు.

అందె వేసిన చేయి!
శ్రీ గిరిజా గైడ్సు
3, 4, 5 తరగతులకు
(ప్రతి తరగతికి అన్ని సబ్జెక్టులు ఉంటాయి)
మేలైనవి!
ప్రచురణ :
శ్రీ గిరిజా వాణి పబ్లిషర్సు
విజయవాడ-1



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad Phone: Vijayawada 5667, 5226.